
జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
WWW.DASHANEWS.COM
ఆదివారం
28 12 2025
సంపుటి 1 సంచిక 37
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195

విలేకరులు కావలెను
నిత్య నూతన ఒరవడితో వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న జ్వాల దశ పత్రికలో భాగమయ్యేందుకు రంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్
క్రైమ్ రిపోర్టర్లు
7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)



## రేవంత్ రెడ్డి పాలనపై తిరుగుబాటు మొదలైంది

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన నూతన సర్పంచులు, ఉప సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

2



## ఏడాది కాలంలో 326 మంది మావోయిస్టుల లొంగుబాటు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో పోలీసు అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అసాంఘిక కార్యకలాపాలను అదుపు చేయడంలో శాంతిభద్రతల పరిరక్షణలో ముందంజలో ఉన్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.

3



## పాత్రికేయులకు రెండు కార్డుల విధానం దేనికి?

జర్నలిస్టులపై ఎందుకుకీ కక్ష
* జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సమస్యలపై వినతిపత్రం..

4



# అసెంబ్లీకి కేసీఆర్..

- తెలంగాణ రాజకీయాలు రంజుగా.
- ఫోట్యాపింగ్ వ్యవహారంలో కేసిఆర్ ను గట్టిగా ఫిక్స్ చేయాలని..

**దశ, హైదరాబాద్:**

తెలంగాణ రాజకీయాలు రంజుగా మారబోతున్నాయి. ఇప్పట్లో ఎన్నికలు లేవు.. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియదు. ఇన్నిరోజులపాటు లోకల్ బాడీ ఎలక్షన్లో జనాలు ఎంటర్టైన్మెంట్ పొందారు. ఇంకా ఆ హ్యాంగ్ ఓవర్ నుంచి తెలంగాణ ప్రజలకు కోలుకోలేదు. అయితే అంతకుమించిన డబుల్ ఎంటర్టైన్మెంట్ ఇవ్వడానికి తెలంగాణ పొలిటికల్ లీడర్లు సిద్ధంగా ఉన్నారు..ఈనెల 29 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రారంభమవుతుంది. ఈ సమావేశాలకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. శుక్రవారం ఎర్రవల్లి క్షేత్రంలో మాజీ మంత్రులతో కెసిఆర్ మాట్లాడారు. ఈ నేపథ్యంలో

మిగతా 4వ పేజీలో

# నకిలీ ఎస్ఓటి పోలీసుల హల్ చల్


**దశ, రంగారెడ్డి:**

కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫేక్ ఎస్ఓటి పోలీసులు హల్చల్ చేశారు. మెరీనా స్కైస్ గేటెడ్ కమ్యూనిటీలో అపార్ట్మెంట్ ఫ్లాట్ లోకి చొరబడి డబ్బులు ఇవ్వాలని బెదిరించారు. మాదాపూర్ ఎస్కోటి పోలీసులమనిచెప్పి మూడు కోట్లు డిమాండ్ చేసి ఫ్లాట్లో ఉన్న బాధితుడు తో తమ్ముడికి ఫోన్ చేయించి నగదు తీసుకొని రావాలని సూచించారు.




మిగతా 4వ పేజీలో

# ఫస్ట్ వీక్‌లో కేబినెట్ విస్తరణ..?




- కేబినెట్‌లో ప్రస్తుతం ఇద్దరికి మాత్రమే ఖాళీ .
- ఆ రెండు బెర్త్‌ల కోసం కీలక నేతలు పోటీ.
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి,.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్లు.

*తెలంగాణ సీఎం రేవంత్ మరోసారి ఢిల్లీ బాటపట్టారు. శనివారం జరగబోయే సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొన్నారు. ఆ తర్వాత పార్టీ పెద్దలతో రేవంత్ భేటీ అవుతారు. ఫుల్ కేబినెట్ కూర్పు కోసం అధిష్టానంతో రేవంత్ చర్చలు జరుపుతారని పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. జనవరి 1 తర్వాత.. విస్తరణ ఉంటుందనే ప్రచారం కూడా ఉంది.రేవంత్ కేబినెట్‌లో ప్రస్తుతం ఇద్దరికి మాత్రమే ఖాళీ ఉంది. ఆ రెండు బెర్త్‌ల కోసం పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి.*

**దశ, హైదరాబాద్:**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో మంత్రి పదవి ఆశిస్తున్నారు మల్‌రెడ్డి రంగారెడ్డి. పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షితో పాటు పీసీసీ చీఫ్ గతంలోనే హామీ ఇచ్చారని చెప్తున్నారాయన. గత విస్తరణ సమయంలోనే ఆయనకు పదవి రాకపోవడంపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. కులమే అడ్డంకి అయితే.. బీసీకి మంత్రి పదవి ఇవ్వాలనుకుంటే.. తానే స్వయంగా రాజీనామా చేసి బీసీని గెలిపించుకుంటానంటూ బాహాటంగానే చెప్పారాయన.ఇక.. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కూడా గతంలో పార్టీ హామీ ఇచ్చింది. తనకు మంత్రి పదవి ఖాయమైందంటూ ఇప్పటికే ఆయన పలుమార్లు ప్రకటించుకున్నారు. రాజగోపాల్‌రెడ్డి అనుచరులు ఫ్లెక్సీలు కూడా కట్టారు. పంచాయతీ ఎన్నికలు పూర్తైన తర్వాత కూడా తనకు మంత్రి పదవి వస్తుందంటూ బహిరంగంగానే చెప్పారు. మరోవైపు బీసీ కోటాలో ఆదిశ్రీనివాస్, ఎస్టీ కోటాలో బాలు నాయక్ పేర్లు కూడా మంత్రి పదవి రేసులో వినిపిస్తున్నాయి. ఒక బీసీ, ఒక ఓసీకి ఇస్తారా.. లేదంటే, రెండూ ఓసీలకే ఇస్తారా అనేదే ఇప్పుడు సస్పెన్స్. కేవలం విస్తరణకే పరిమితమా.. లేక, శాఖల మార్పులు కూడా ఉంటాయా అనే దానిపైనా పార్టీలో చర్చ జరుగుతోంది. చీఫ్ విప్‌తో పాటు అడ్లూరి స్థానంలో ఖాళీ అయిన విప్ భర్తీపైనా పార్టీ ఫోకస్ పెట్టింది. మంత్రి పదవి దక్కని వాళ్లతో పాటు సీనియర్లు.. విప్ పదవి రేసులో ఉన్నారు. అదే సమయంలో డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రనాయక్‌ను నియమించేందుకూ రేవంత్ కసరత్తు చేస్తున్నారు. అన్ని పదవులు భర్తీ చేసి.. కొత్త ఏడాదిలో ఫుల్ కేబినెట్‌తో ముందుకెళ్లాలని రేవంత్ భావిస్తున్నారు. మరి.. ఎవరికి ఏ పదవి దక్కుతుందనేది వెయిట్.. అండ్ సీ.

# కొండరెడ్ల అభివృద్ధికి నిరంతర కృషి

- పూసుకుంట గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:**



మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే కొండరెడ్లలో గిరిజన కుటుంబాలలో వెలుగులు నింపేలా ఐటీడీఏ ప్రణాళికలు సిద్ధం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవడానికి జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో అన్ని శాఖల అధికారులతో నెలవారి మాస్టర్ ప్లాన్ తయారుచేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టి పూసుకుంట గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో తుమ్మల పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం చేసుకుంటున్న రైతుల భూముల వివరాలు చిన్న పిల్లలకు హెల్త్ కార్డులు జీవిత బీమా సౌకర్యం అలాగే మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు. కొండరెడ్ల గ్రామాలకు క్యాజ్ వేలు చెప్తాల నిర్మాణం

4వ పేజీలో

## అంతా తానై... అన్నింటా తానై

- పార్టీ, ప్రభుత్వ పదవుల విషయంలోనూ రేవంత్ రెడ్డి తన మాట చెల్లుబాటు చేసుకునేలా..
- 2004 నాటి పరిస్థితులు కాంగ్రెస్ లో..



# బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ సీఐ ను సస్పెండ్ చేయాలి

సిపిఎం ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ .

**దశ, ఆందోల్ ప్రతినిధి :** బెల్టు షాపులు వారు ఇచ్చే మామూళ్లకు ఆశపడి బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న జోగిపేట ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలని శనివారం సిపిఎం ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా జోగిపేటలో ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పుల్కల్ మండలానికి చెందిన లక్ష్మి సాగర్ సర్పంచ్ మా గ్రామంలో బెల్ట్ షాపులను నివారించండి అని ఫోన్ చేస్తే బెల్ట్ షాపుల ద్వారే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని చెప్పడం సిగ్గుచేటు

4వ పేజీలో



## ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసై యువకుడు ఆత్మహత్య..

- మేడ్చల్ : జిల్లాలోని సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన..

*దశ, మేడ్చల్ : జిల్లాలోని సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడ్డ రవీందర్ (24) అనే యువకుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన రవీందర్ అందులో పెట్టుబడి పెట్టి మోసపోయాడు. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారంటూ వీడియో*

4వ పేజీలో

# దశ
నిజం.. నిర్భయంగా..

02
ఆదివారం
28-12-2025
WWW.DASHANEWS.COM




## దివంగత నేత మాజీ మంత్రి శ్రీ నూకల రామచంద్ర రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళి

**దశ,మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా మాజీ మంత్రి, దివంగత నేత నూకల రామచంద్రారెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఈ సందర్భంగా ఆయన వెంట ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ రవీందర్ రావు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ లు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలనపై తిరుగుబాటు మొదలైంది





- కేసీఆర్ హయంలో రైతులకు మేలు
- కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు పళ్ళెంలో పెట్టి ఇచ్చారు
- రేవంత్ రెడ్డికి పాలించడం కూడా చేతకావట్లేదు
- నేను ఆంధ్రలో ఇంటర్మీడియట్ చదివాను
- ఆంధ్రా అల్లున్ని మరి నువెట్ల తెచ్చుకున్నావు
- నువు ఒక భాషలో తిట్టగలవేమో
- నేను మూడు బాషల్లో,తిట్టగలను
- మహబూబాబాద్ సర్పంచ్ సమ్మేళనంలో కేటీఆర్ సిఎం రేవంత్ పై ఫైర్

**దశ, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన నూతన సర్పంచులు, ఉప సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో మార్పు మొదలైందని, కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 'దొంగ ముఖ్యమంత్రి' అని సంబోధిస్తూ, రెండేళ్లలో రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ హయాంలో రైతన్నలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 11 సార్లు రూ. 72 వేల కోట్లు నేరుగా ఖాతాల్లో వేసిన విషయాన్ని గుర్తుచేశారు. సోనియా,రాహుల్ గాంధీలతో పాటు దేవుళ్లపై ఒట్లు వేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కేసీఆర్ ఒక్కసారి బయటకు రాగానే కాంగ్రెస్ నాయకులు భయంతో వణికిపోతున్నారని, రేవంత్ రెడ్డికి పాలన చేతకాక అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు

- శాశ్వత పరిష్కారానికి చర్యలు: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**దశ, వరంగల్/హన్మకొండ:** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ నుంచి ఉనికిచెర్ల వరకు ఉన్న రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. ఈ మార్గంలో వరుస ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, నేడు నగర మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రోడ్డు ఇంజనీరింగ్ లోపాల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్‌లను గుర్తించి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. తన పోలీసు అనుభవాన్ని ఉపయోగించి మున్సిపల్, ఆర్ & బీ, పోలీసు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి అవసరమైన సూచనలు చేశామని చెప్పారు.

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన నూతన సర్పంచ్



**దశ, నడిగూడెం :** తెల్లబల్లి గ్రామం లో కత్రం శ్రీకాంత్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరం లో గ్రామ స్థులు పాల్గొని వారి ఆరోగ్య సమస్య లు తెలియ చేశారు. ఈ ఉచిత శిభిరం లో అరవై మంది కి ఆరోగ్య సమస్య లు ఉన్న వారికీ మందులు పంపిణి చేశారు. సర్పంచ్ గా భాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామ ప్రజల కోసం శిబి రాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ ఇవలపంగు సరోజినీ రంగయ్య, లను అభినందించారు.రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధిలో చురుకుగా ఉండాలని గ్రామ ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ నలమాద వీరబాబు, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, ఆశా వర్కర్ శైలజ, మాజీ సర్పంచ్ దేవబత్తిని వెంకట నరసయ్య, సిపిఎం నాయకులు వీరబోయిన సైదులు, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జనవరి 7 నుంచి అండర్–19 టీ–20 క్రికెట్ టోర్నీ

**దశ, హైదరాబాద్:** క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అనుమతితో 19వ ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ అండర్-19 టీ-20 క్రికెట్ ఛాంపియన్షిప్ ను జనవరి 7 నుంచి 10 వరకు హైదరాబాద్లో నిర్వహించనున్నారు.ఈ విషయాన్ని టోర్నీ చీఫ్ ప్యాట్రన్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు మీడియాకు తెలిపారు. ఫతే మైదాన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపీ శ్రీ వి. హనుమంతరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలతో పాటు విదేశీ జట్లు కూడా ఈ పోటీల్లో పాల్గొననున్నాయి. పోటీలు ఎల్బీ స్టేడియం, విజయానంద్ గ్రౌండ్, అంబర్పేట్ వాటర్ వర్క్స్ గ్రౌండ్స్ లలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ఈ టోర్నీని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## మాట తప్పని 'శీల వెంకన్న'..

- ముస్లిం సోదరులకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్పు
- నమాజ్ వేదిక నిర్మాణానికి శంకుస్థాపన
- ప్రజాప్రతినిధిగా ఓడినా.. ప్రజల కోసం నిలబడతానన్న నిబద్ధత

**దశ, అడ్డగూడూర్:** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, అయితే సర్పంచ్ ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే నిజమైన నాయకత్వ లక్షణమని కోటమర్తికి చెందిన శీల వెంకన్న యాదవ్ నిరూపించారు. గత ఎన్నికల సమయంలో ముస్లిం సోదరులు తమ పండుగలను ఘనంగా జరుపుకునేందుకు, నమాజ్ చేసుకునేందుకు వీలుగా ఒక ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయిస్తానని ఆయన వాగ్దానం చేశారు. ఆ మాటకు కట్టుబడి, సదరు వేదిక నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శీల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ.. "పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజల అవసరాలు తీర్చడమే నా లక్ష్యం. మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరుల చిరకాల కోరికను తీరుస్తున్నందుకు సంతోషంగా ఉంది," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ వెంకన్న యాదవ్ చేస్తున్న సామాజిక సేవను అభినందించారు. యువజన కాంగ్రెస్ నాయకులు శీల ఎలేందర్, గూడ శేఖర్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వేదిక నిర్మాణానికి శ్రీకారం చుట్టిన వెంకన్న యాదవ్‌పై స్థానికులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.



## హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా భూరం శంకర్ నామినేషన్

**దశ, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా అడ్వొకేట్ భూరం శంకర్ శనివారం బార్ కౌన్సిల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. బార్ కౌన్సిల్ కార్యదర్శి వి. నాగ లక్ష్మీ కి తన నామినేషన్ పత్రాలను ఆయన అందజేశారు. బార్ కౌన్సిల్ ఎన్నికలు జనవరి 30వ తేదీన జరుగనున్నాయి. ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. భూరం శంకర్ గత ఎన్నికలలో బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేసి విజయం సాధించారు. హైదరాబాద్ సిటి సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా, అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శిగా, అధ్యక్షులుగా న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేశారు.

## ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలి

- ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వివి నాయక్.



**దశ సూర్యాపేట ప్రతినిధి :** జిల్లాలోని ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం అమలవుతున్నందున ప్రాథమిక విద్యా బలోపేతానికి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ వెంకన్న నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె అశోక్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 వేసవిలో టీచర్స్ ట్రైనింగ్ కు హాజరైన ఉపాధ్యాయులకు ఈ ఎల్ ఎస్ మంజూరు చేయాలని కోరారు. ఇటీవల జరిగిన 2,3 విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సెలవు దినాలు ఉన్నప్పటికీ విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సీసీఎల్ఎస్ మంజూరు చేయాలని అన్నారు. మారుమూల గ్రామంలోని విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించి ప్రాథమిక విద్య బలోపేతానికి సహకరించాలని కోరారు. అంతేకాకుండా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నిటిని ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్, అసోసియేషన్ జిల్లా నాయకులు మహేశ్వరం నాగేశ్వర్ రావు, గుండు ఆంజనేయులు, కస్తూరి కిషన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఒకే అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి




- ప్రభుత్వం తీసుకొచ్చిన అసంబద్ధమైన జీవో 252 ని సవరించాలి.

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు ముగిసిన 2 సంవత్సరాల తరవాత నూతన నిబంధనల పేరిట తీసుకొచ్చిన జీవో 252 జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా రూపకల్పన చేశారని టియుడబ్ల్యుజె(హెచ్ 143)జిల్లా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య యాదవ్ విమర్శించారు. జర్నలిస్టుల అక్రిడేషన్ కోసం తీసుకొచ్చిన నూతన జీవో 252 ని వ్యతిరేకిస్తూ శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్యాయం చేసే విధంగా ఈ జీవోని తీసుకురావడాన్ని టియుడబ్ల్యుజె(హెచ్ 143) తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు.గతంలో డెస్క్ జర్నలిస్టులు, సాధారణ జర్నలిస్టులకు అందరికి ఒకే విధంగా ఉన్న అక్రిడిటేషన్ కార్డుల స్థానంలో తాజాగా డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డు, సాధారణ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు పేరిట జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా నూతన జీవో ఉందన్నారు.

ఏ కార్డుతో ఏ ప్రయోజనం ఉంటుందో స్పష్టత ఇవ్వక పోవడం,గతంలో ఉన్న సంఖ్య కంటే తక్కువగా తాజా జీవో ద్వారా అక్రిడిటేషన్ కార్డులను కుదించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు అయోమయంగా ఉన్న జీవోని 252 ని జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉండేలా తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయ ఏవోకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు గుండా శ్రీనివాస్ గుప్తా, హరి కిషన్, బొజ్జ ఎడ్వర్డ్, చల్లా చంద్ర శేఖర్, ఊటుకూరి రవీందర్, రాపర్తి మహేష్,పెద్దింటి శ్యాంసుందర్ రెడ్డి, గుణగంటి సురేష్, అమరగాని నాగేందర్, వల్దాస్ ప్రవీణ్, ఫణీంద్ర, సైదిరెడ్డి, చారి, యాకయ్య, పురుషోత్తం, అయినాల శ్రీనివాస్, వీరన్న నాయక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 252 సవరణకు డిమాండ్ చేస్తూ.. నల్గొండ కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన

- వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపిస్తామని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్



**దశ, నల్గొండ:** జీవో 252 సవరణకు డిమాండ్ చేస్తూ చేపట్టిన శాంతియుత నిరసనకు జర్నలిస్టులు భారీగా తరలివచ్చారు. జీవో సవరణకు ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, డెస్క్, కేబుల్, ఇండిపెండెంట్ జర్నలిస్టులు నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఐక్య నిరసన చేపట్టారు. జీవో 252లో స్పష్టతలేని నిబంధనలను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. 'మీడియా అక్రిడిటేషన్ కార్డు-మీడియా కార్డు రెండు కార్డుల విధానంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జి ల్లా ప్రధాన కార్యదర్శులు వీరస్వా మి, శివకుమార్, అన్నబోయిన మ ట్టయ్య, మామిడి దుర్గా ప్రసాద్, బి.జనార్ధన్ రెడ్డి, నాగేశ్వర్ రావు, మేకల వరుణమ్మ, సురేష్, లక్ష్మీనా రాయణ, సత్య విజయ్, గాదె రమే ష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షు డు వెంకట్ రెడ్డి, గాలెంక గురుపాదం, రవికుమార్, లక్ష్మీనారాయణ, పోటో జర్నలిస్టుల అసోసియేషన్ ప్రతినిధులు వెంకటరమణ, ముచర్ల శ్రీనివాస్ గౌడ్, కారింగ్ శ్రీనివాస్ గౌ డ్, దండపల్లి రవికుమార్, మధు, డిజెటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పగ డాల సురేష్, ప్రధాన కార్యదర్శి తాడిశెట్టి లక్ష్మీ నారాయణ జర్నలిస్టు లు, డెస్క్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..





## విషసర్పాలతో వణికి పోతున్న కాలనీ వాసులు

**దశ, నడిగూడెం :** మండలం లోని కరివి రాల గ్రామానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి కోదాడ ఆర్డివో సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా అర్హు లను ప్రకటించారు. కాని ఆ కాలనీ లో 23 ఇండ్లకు సంబదించిన కుటుంబాలు మాత్రమే నివాసం ఉండటం మాత్రమే జరుగుతుందని మిగిలిన 27 ఇండ్లకు సంబందించిన కుటుంబాలు నివాసం ఉండకపోవడం తో ఆ నివాసలలో పిచ్చి మొక్కలు పెరగడం తో ప్రమాదకరమైన త్రాచుపాములు, రక్తపెంజర్లు తిరుగుతున్నాయని, కాలనీ లో ప్రజలు, చిన్న పిల్లలు బయటకు అడుగు పెట్టాలాంటే వణికి పోతున్నారని కాలనీ ప్రజలు వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి 27 ఇండ్లకు సంబందించిన కుటుంబాలను కాలనీ వచ్చే లాగా చూడాలని లేదా ఇంకా అర్హ్వత కలిగిన వారికి ఇండ్లు కేటాయించాలని వేడుకుంటున్నారు.

# జిల్లాలో ఏడాది కాలంలో 326 మంది మావోయిస్టుల లొంగుబాటు

❖ సుమారుగా 30 కోట్ల రూపాయల గంజాయి స్వాధీనం
❖ సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు
❖ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో పోలీసు అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అసాంఘిక కార్యకలాపాలను అదుపు చేయడంలో శాంతిభద్రతల పరిరక్షణలో ముందంజలో ఉన్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు వార్షిక నివేదిక2025 సమావేశాన్ని ఏర్పాటు అనంతరం మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలకు సంబంధించి నివేదికలోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 9.65 శాతం నేరాల శాతం పెరిగిందని గత ఏడాది 5636 కేసులు నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 2025లో 6180 కేసులు నమోదు కావడం జరిగిందని తెలిపారు.

హత్యలు 23, మానభంగాలకు సంబంధించి ఏడాదిలో 83 కేసులు నమోదు కాబడ్డాయని వీటితో పాటు వరకట్న మరణాలు, డొమెస్టిక్ నేరాలు తగ్గు ముఖం పట్టగా గత సంవత్సరం ఎస్సీ ఎస్టీ కేసులు 102 నమోదు కాగా ఈ ఏడాది 122 నమోదయ్యాయని వివరించారు. పోక్సో కేసులు గత ఏడాదిలో 105 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 128 కేసులు నమోదు కాబడ్డాయని ఎస్పీ తెలిపారు.

**మహిళలపై నేరాలు తగ్గు ముఖం**

మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని ఎస్పీ వివరించారు. గత ఏడాదితో పోలిస్తే 420 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం కేవలం 384 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగిందని తెలిపారు. దీనితో మొత్తం మీద 8.57 శాతం మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.

**సుమారుగా రూ.28 కోట్ల 54 లక్షల విలువైన గంజాయి పట్టివేత**

జిల్లా పరిధిలో ఈ ఏడాదిలో 70 కేసుల్లో మొత్తం 221మందిని అరెస్టు చేయడంతో పాటు వీరిని నుండి కోట్ల విలువగల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోగా ఇందులో 5707 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని ఎస్పీ తెలిపారు. సుమారుగా 22 కోట్ల రూపాయల గంజాయిని ఈ ఏడాది తగులబెట్టడం జరిగిందని పేర్కొన్నారు. చోరీలకు సంబంధించి ఏడాది మొత్తం 307 కేసులలో 3,75,10,691 రూపాయల సొత్తును కోల్పోగా, 141 కేసులలోని 1,21,99,297 రూపాయల సొత్తును రికవరీ చేయడంలో జిల్లా సీసియస్ పోలీసుల పాత్ర కీలకమన్నారు. లోక్ అదాలత్లో ఈ ఏడాది మొత్తం వివిద రకాల 20,595 కేసులు పరిష్కృతమయ్యాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 15,347 కేసులు నమోదు కాగా సైబర్ సైబర్ క్రైమ్ సంబంధించి 196 కేసులు నమోదు చేయబడ్డాయని ఎస్పీ తెలిపారు.

జిల్లా పరిధిలో మొత్తం 1824 కేసులు పరిష్కారం కాగా ఇందులో 07 గురికి జీవిత ఖైదు, ఇద్దరికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 5 గురికి 10 సంవత్సరాలు, ముగ్గురికి 7 సంవత్సరాల శిక్షలు ఖరారు కాపాడాయని తెలిపారు. రాబోయే నూతన సంవత్సరంలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని శాంతి భద్రతల పరిరక్షణే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారించడం స్థానికంగా గంజాయి సరఫరా అక్రమంగా రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమములో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇల్లందు డిఎస్పి చంద్ర భాను, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో చేరిన బీజేపీ సర్పంచ్ అభ్యర్థి

❖ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర


**దశ, జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బీజేపీ పార్టీకి భారీ బిగ్ షాక్ తగిలింది. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసిన చిలుకమారి శ్రీనివాస్, 1వ వార్డు సభ్యుడిగా పోటీ చేసిన రాస ప్రశాంత్ లు.. బీజేపీ అవలంబిచిన విధానాలకు పార్టీపై విరక్తి చెంది వారి అనుచరులతో కలిసి బీజేపీకి గుడ్ బై చెప్పి బీఆర్ఎస్ లో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు యువకులు ముందుకు వస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తూ..బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో బండారి ప్రశాంత్, మ్యాకల రాకేష్, బత్తిని కన్నీ, ఎర్రబాటి రమేష్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ యమునా హాస్టల్‌ను సందర్శించిన పూర్వ విద్యార్థి



**దశ, ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీలోని యమునా (న్యూ పీజీ) హాస్టల్‌ను పూర్వ విద్యార్థి, ప్రస్తుతం స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న మూర్తినేని వెంకటేశ్వర రావు సందర్శించారు. 198790 సమయంలో పీహెచ్డీ చేసేటప్పుడు ఉన్న హాస్టల్ గదిలో సమయాన్ని వెచ్చించి భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం హాస్టల్ మొత్తం తిరిగి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఉంటున్న విద్యార్థులతో ముచ్చటించారు. వారిని ఉత్తేజపరిచి, స్ఫూర్తిని రగిలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "జీవితంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎంతో అనుభవాన్ని నేర్పింది. జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను అధిగమించి విజయం ఎలా సాధించాలో ఓయూ ఒడిలోనే నేర్చుకున్నా. 1990 లో గ్రూపు 1లో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా ఎంపికై అంచెలంచెలుగా ఎదిగి స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్‌గా గత 11 సంవత్సరాలుగా చేస్తున్న. ఈనెల 31న రిటైర్ అవుతున్న సందర్భంగా నాకు అందమైన జీవితాన్ని ఇచ్చిన ఓయూ ఒడిలో సేదతీరి మధురానుభూతులను గుర్తు చేసుకోవడం ఆనందంగా ఉంది. విద్యార్థులు ఇక్కడ ఉన్న వసతులను సరిగ్గా వినియోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, సమస్యలు వచ్చినపుడు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడి, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో కృషిచేస్తే విజయం తథ్యమని" అన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా మండల పడిపూజ



**దశ, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం అయ్యప్ప మహ పడిపూజమహోత్సవంఘనంగానిర్వహించారు. స్వామివారికిఎంతోవైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం, అల్పాహారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సముద్రాల రామకృష్ణ, అయ్యప్ప స్వామి దేవాలయ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎల్గూరి రాంబాబు గౌడ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, గురు స్వామి గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి, అన్నదాన చైర్మన్ సంకుర శెట్టి చంద్రశేఖర్, క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ, భూపతి శ్రీనివాస్, జటంగి రవి, మనసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బైకు దొంగను పట్టుకున్న స్థానికులు

**దశ, ఘట్కేసర్:** స్థానికులు దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పటేల్నగర్ ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి సుమారు 2:45 గంటల సమయంలో ఒక వ్యక్తి కాలనీలో పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాన్ని చోరీ చేయడానికి ప్రయత్నించాడు. దొంగ బైక్ స్టార్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్న సమయంలో శబ్దం రావడంతో బయటకు వచ్చా అప్రమత్తమై వెంటనే అతడిని పట్టుకున్నారు. వెంటనే ఘట్కేసర్ పోలీస్ స్టేషన్కు సమాచారం అందించగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దొంగను తమ అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంచి ఆహారం తీసుకోండి

❖ తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడండి: సిడిపిఓ సర్పంచ్ లక్ష్మి ప్రసన్న లైలా
❖ అంగన్వాడీలో సీమంతం సందడి



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** పోషకాలు వున్న ఆహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ లక్ష్మి ప్రసన్న అన్నారు. జిల్లా కేంద్రం లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతినగర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సర్పంచ్ లైలా ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు తల్లులు పిల్లలను కేంద్రాలకు పంపాలని ఇక్కడే భోజనం చేసి పిల్లలు గుడ్లు తినేలా చూడాలని అన్నారు. అన్ని పోషకాలు వున్న ఆహారం ఐసిడిఎస్ లోనే ఉంటుందని అన్నారు. నా వంతు సహకారం తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీను, డాక్టర్ భారతి, సూపరవైజర్ రమాదేవి, టీచర్లు సుజాత, సెక్టార్ అంగన్వాడీ టీచర్లు పద్మ, రత్న, ఆదిలక్ష్మి, నిరోషా, అంజమ్మ, హెల్పర్లు తల్లులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు రెండు కార్డుల విధానం దేనికి?

❖ జర్నలిస్టులపై ఎందుకుకీ కక్ష
❖ జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సమస్యలపై వినతిపత్రం..




**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** జర్నలిస్టులపై ఎందుకుకీ కక్ష...ప్రజా పాలన పేరుతో మాకెందుకు శిక్ష అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రం రాజేష్, చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవిలు సూటిగా ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించే విధంగా ఉన్న 252 జీవోను సవరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన బయటయింపు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జర్నలిస్టుల అక్రిడేషన్ల జీవో కొంత అసంతృప్తికరంగా ఉందన్నారు. ఆ జీవోను సవరించి విడుదల చేయాలన్నారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.





## మహబూబాబాద్ జిల్లా పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**దశ,మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లాలో రాష్ట్ర,రెవిన్యూ,హౌసింగ్,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు,మరిపెడ మండల కేంద్రం మున్సిపాలిటీలో సుమారు సీసీ, బీటి,రోడ్లు వర్షపు నీటి కాల్వలకు 6 కోట్ల 50 లక్షల వ్యయంతో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు, అనంతరం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన దివంగత నేత మాజీ మంత్రి, శ్రీ నూకల రామచంద్ర రెడ్డి స్మారక విగ్రహవిష్కరణ చేసి బహిరంగ సభలో ప్రసంగించారు, రాజకీయాలలో నిలువుటద్దంగా నిరుపేదల, ఆశాజ్యోతిగా వెలిగినమహోన్నత నాయకుడు స్వర్గీయ నూకల రామచంద్ర రెడ్డి గారన్నారు, విద్యార్థి దశ నుండే ప్రజల పక్షాన పోరాటం చేస్తూ అంచెలంచెలుగా ఎదిగిన గొప్పవ్యక్తన్నారు, ఈ ప్రాంత ప్రజల కోసం ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు, అనంతరం స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపి,సన్మానం చేసారు,ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, పోరిక బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డి, డోర్నకల్,మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్, రామచంద్ర నాయక్, భూక్యా మురళీ నాయక్, ఎమ్మెల్సీలు రవీందర్ రావు, బస్వరాజు సారయ్య, మాజీ ఎంపీ సీతారాం నాయక్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, కార్పొరేషన్ చైర్మన్ లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీ లు, సర్పంచులు కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## 108 అంబులెన్స్ సేవలు మరువలేనివి

❖ *రహదారికి అడ్డంగా ఉన్న నీరు; నీరును దాటుకొని గర్భిణీని ఆస్పత్రికి తరలించిన అంబులెన్స్ సిబ్బంది*

❖ *ఈఎంటి, పైలెట్ లకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు*

**దశ, పుల్కల్:** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ బొమ్మరెడ్డిగూడెం తండాలో నివసిస్తున్న అనూష అనే మహిళ పురిటి నొప్పులతో బాధపడుతున్నప్పుడు అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి ప్రభుత్వ 108 వాహనం రావడం జరిగింది. అంబులెన్స్ తండాకు వెళ్లే దారికి అడ్డంగా నీరు ఉండడంతో 108 వాహనము మార్గమధ్యంలో నిలిచిపోయింది. దీంతో 108 వాహనంలోని ఈఎంట, పైలెట్ ఇద్దరు కూడా స్ట్రక్చర్ పై నీరు దాటి ఆ మహిళను తీసుకువచ్చి ఆంబులెన్స్ లో ప్రాథమిక వైద్యం చేసుకుంటూ సంగారెడ్డి లోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రికి తరలించారు.వైద్య సిబ్బంది, పేషెంట్ తరపున బంధువులు కూడా 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసై యువకుడు ఆత్మహత్య..

**మొదటి పేజీ తరువాయి**

రికార్డ్ చేశాడు. ఆపై రవీంద్ తన గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా.. గత కొద్దిరోజులుగా రవీందర్ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ ఆర్థికంగా నష్టపోయాడు. నష్టాలు పూరించేందుకు స్నేహితులు, తెలిసిన వారి వద్ద నుంచి భారీగా నగదును అప్పుగా తీసుకుని మరోసారి ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లో పెట్టుబడులు పెట్టాడు. అయితే ఎంత పెట్టుబడి పెట్టినా అతడికి లాభాలు రాకపోగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలోనే సూసైడ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది. ఆత్మహత్యకు ముందు రవీందర్ ఓ సెల్ఫీ వీడియోను విడుదల చేశాడు. ఆన్‌లైన్ గేమ్స్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయానని వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నానని, తనలా ఇంకెవరూ మోసపోవద్దంటూ స్నేహితులను కోరాడు. తన చావుకు ఎవరూ బాధ్యులు కాదంటూ వీడియో రికార్డ్ చేసిన అనంతరం గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రవీందర్ ఆర్థిక సమస్యలతో ఎక్కడెక్కడ అప్పులు చేశాడు, ఎంత మేరకు నష్టపోయాడు, సూసైడ్‌కు పూర్తి కారణాలు ఏంటి అనేదానిపై సూరారం పోలీసులు ఆరా తీస్తున్నారు.

# కొండరెడ్ల అభివృద్ధికి నిరంతర కృషి

**మొదటి పేజీ తరువాయి**

రోడ్డు సౌకర్యం కొరకు దాదాపు 30 కోట్ల రూపాయలు కేటాయించామని ఏప్రిల్ మాసానికి పనులు ప్రారంభించాలని అన్నారు. అలాగే కొండ రెడ్ల గిరిజన కుటుంబాలలోని ప్రతి సభ్యుడు సంవత్సరానికి రూ.1000 చెల్లిస్తే ఐదు రకాల ప్రమాదాల వలన 15 లక్షల రూపాయలు బీమా వస్తుందని సంబంధిత అధికారులు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని అన్నారు.

**సమస్యలుంటే నా దృష్టికి తీసుకురండి...**

ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న కొండరెడ్ల కుటుంబాలు ఏ సమస్య వచ్చిన వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం 18 మంది కొండ రెడ్ల గిరిజన రైతులకు 75 ఎకరాలలో పామాయిల్ మొక్కలు పెంచుకోవడానికి ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్లో పామాయిల్ మొక్కలు నాటి, ఊట్ల రాజారెడ్డి పొలంలోని డ్రిప్ ఇరిగేషన్ మోటారు ప్రారంభించారు. ఒక కోటి 5 లక్షల రూపాయల విలువగల జన్మన్ పథకం కింద శాంక్షన్ అయిన ఇండ్లకు సంబంధించిన అర్హత పత్రాలు 18 మంది కొండ రేడ్ల గిరిజనులకు అందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఊట్ల మాధవరెడ్డి, సత్తెమ్మ, ముత్తారెడ్డి లకు ఒక లక్ష 80 వేల 440 రూపాయల విలువగల కరెంటు మోటార్లు, యాట్ల నాగిరెడ్డి ఉమ్మల రాజిరెడ్డి 24 వేల రూపాయల విలువగల తైవాన్ స్ప్రే మిషన్లు, యాట్ల శ్రీదేవి 50 వేల రూపాయల విలువగల రెండు ఫ్లోర్ మిల్స్ మిషన్లను సెల్ఫీ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఇందిరమ్మ చీరలు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, ఆర్డీవో మధు, హౌసింగ్ పి డి.రవీంద్రనాథ్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, టీజీ ఆయిల్ ప్యాడ్ రాధాకృష్ణ, ఆర్ అండ్ బి డీఈ నాగేశ్వరరావు, ఎంపీఓ రామారావు, ఇన్చార్జి తాసిల్దార్ వాణి, హౌసింగ్ ఏఈ రాము, జిల్లా ఉద్యానవన అధికారి కిషోర్, పూసుకుంట సర్పంచ్ ఊట్ల రాజిరెడ్డి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## అసెంబ్లీకి కేసీఆర్..

**మొదటి పేజీ తరువాయి**

తాను అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్నట్టు వారితో చెప్పారు.. ఆ మాజీ మంత్రులు మీడియాకు లీకులు ఇవ్వడంతో ఈ వార్త తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో విపరీతమైన చర్చకు దారితీస్తోంది. అసెంబ్లీకి వచ్చి, తెలంగాణ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని కెసిఆర్ ప్రణాళిక రూపొందించారని తెలుస్తోంది. కాళేశ్వరం దగ్గర నుంచి మొదలుపెడితే ఫోన్ ట్యాపింగ్ వరకు ప్రతి వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ను ఇరుకున పెట్టడానికి ప్రణాళికలు రూపొందించారు రేవంత్ రెడ్డి. అయితే ప్రతి కేసులోనూ ఆరంభ శూరత్వం మాత్రమే కనిపిస్తోంది. అయితే ఈసారి ఫోట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్ ను గట్టిగా ఫిక్స్ చేయాలని రేవంత్ రెడ్డి భావించారు. అందువల్లే ఈ కేసును సజ్జనార్ కు అప్పగించారు. దీంతో ఆయన ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ప్రభాకర్ రావు నుంచి మొదలు పెడితే తిరుపతన్న వరకు అందరిని విచారించింది. కెసిఆర్ కు నోటీసులు కూడా పంపింది.ఇటీవల కేసీఆర్ చాలా రోజుల తర్వాత మీడియా ముందుకు వచ్చారు. తెలంగాణ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అంతేకాదు, ముఖ్యమంత్రి సొంత జిల్లాలో నిర్మించే పాలమూరు, రంగారెడ్డి పథకంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం తోలు తీస్తానని హెచ్చరించారు. అవసరమైతే ఉద్యమం కూడా చేపడతానని స్పష్టం చేశారు. అటు రేవంత్ రెడ్డి కూడా ఈ విమర్శలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. ముందు నీకు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. దీంతో కేసీఆర్ అసెంబ్లీకి రావాలని ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. వాస్తవానికి 2023లో అధికారాన్ని కోల్పోయిన తర్వాత కెసిఆర్ రెండు పర్యాయాలు మాత్రమే అసెంబ్లీకి వచ్చారు. సుదీర్ఘకాలం ఆయన వ్యవసాయ క్షేత్రానికి పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు అసెంబ్లీకి కేసీఆర్ రావడం చర్చకు దారితీస్తోంది. ఒకవేళ కెసిఆర్ గనక సభలో పూర్తిస్థాయిలో ఉంటే.. చర్చ అర్థవంతంగా సాగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## అంతా తానై... అన్నింటా తానై

**దశ, హైదరాబాద్:**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తనకు ఎదురు లేకుండా చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా ఆయనకు పోటీగా కాంగ్రెస్ లో మరొక నేత కనిపించడం లేదు. ఆ ప్రయత్నంలోనూ ఎవరూ లేరు. అందుకే తరచూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పదేళ్ల పాటు ముఖ్యమంత్రిని అని ప్రకటించుకుంటున్నారు. పార్టీ పదవులు, ప్రభుత్వ పదవుల విషయంలోనూ రేవంత్ రెడ్డి తన మాట చెల్లుబాటు చేసుకునేలా వ్యవహరిస్తున్నారు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఏ నియామకం జరిగినప్పటికీ అందుకు రేవంత్ రెడ్డి అంగీకరించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఒకరకంగా చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్ కు, ప్రభుత్వానికి అంతా తానే అయి వ్యవహరిస్తున్నారన్నది వాస్తవం. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితులు కాంగ్రెస్ పార్టీలో కనిపించేవి. కానీ తర్వాత రోశయ్య, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హయాంలోనూ గ్రూపులు బాహాటంగా బయటపడేవి. కానీ మళ్లీ 2004 నాటి పరిస్థితులు కాంగ్రెస్ లో కనిపిస్తున్నాయన్నది వాస్తవం. కాంగ్రెస్ లో సీనియర్ నేతల నుంచి మంత్రుల వరకూ ఎవరూ రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని ధిక్కరించే పరిస్థితులు లేవు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా రేవంత్ రెడ్డి కారణంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని బలంగా నమ్ముతుంది. అదే సమయంలో నాయకత్వం మరొకరికి చేతుల్లోకి బదిలీ చేసే ఆలోచన కూడా వారిలో కనిపించకపోవడం విశేషం. ఎందుకంటే సాఫీగా సాగుతున్న ప్రభుత్వంలో వేలు పెట్టడం ఇష్టం లేక మౌనంగా ఉంటుందిమరొకవైపు పార్టీలోనూ రేవంత్ రెడ్డి మాట చెల్లుబాటు అవుతుంది. పీసీసీ కార్యవర్గంలోనూ, అలాగే జిల్లా డీసీసీ అధ్యక్షుల ఎంపికలోనూ రేవంత్ చెప్పిన నేతల పేర్లే దాదాపుగా ఫైల్ అవుతున్నాయి. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్, తెలంగాణ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా రేవంత్ మాటకు జై కొట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్నికల్లో గెలుపు, ఓటముల బాధ్యతను కూడా రేవంత్ రెడ్డి తానే స్వయంగా తీసుకుంటుండటం, ప్రత్యర్థి పార్టీలకు బలంగా సమాధానమిచ్చే మరొక నేత లేరు. అందుకే పార్టీలో వ్యతిరేక గళం విప్పే నేతలు సయితం నేడు సైలెంట్ అయిపోయారు. దీంతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తిరుగులేని లీడర్ గా చెలామణి అవుతున్నారు.

## రహస్య జీవోల సంగతేంటీ

❖ *గోప్యతపై హైకోర్టు మరోసారి సీరియస్.*

❖ *అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు.*



**దశ, హైదరాబాద్:** తెలంగాణలో ప్రభుత్వ ఉత్తర్వుల గోప్యతపై హైకోర్టు మరోసారి సీరియస్ అయ్యింది. అన్ని జీవోలు, సర్క్యులర్లు, నోటిఫికేషన్లను అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజలకు తెలియాల్సిన నిర్ణయాలను దాచిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. అయితే, ప్రభుత్వాలు మారుతున్నా జీవోలను పబ్లిక్ డొమైన్ లో పెట్టకుండా దాచిపెట్టే సంప్రదాయం మాత్రం మారడం లేదు. గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో మొదలైన ఈ బ్లాంక్ నంబర్ల సంస్కృతి, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోనూ కొనసాగుతుండటం పారదర్శకతపై పెద్ద ప్రశ్నగా మిగిలింది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జీవోల గోప్యత గరిష్ట స్థాయికి చేరిందని చెప్పవచ్చు. ముఖ్యంగా భూ కేటాయింపులు, నిధుల మళ్లింపు, వివాదాస్పద నిర్ణయాలకు సంబంధించిన వేలాది జీవోలను ఆన్‌లైన్ లో అందుబాటులో ఉంచకుండా 'కాన్ఫిడెన్షియల్' కేటగిరీలో దాచేశారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఇది చీకటి పాలన అని, తాము అధికారంలోకి వస్తే ప్రతి జీవోను ప్రజల ముందు ఉంచుతామని హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మరీ ఆశాజనకంగా ఏమీ లేదని గణాంకాలు చెబుతున్నాయి. తాజా గణాంకాల ప్రకారం, గత 13 నెలల్లో విడుదలైన 19,000 పైచిలుకు జీవోలలో కేవలం 1718 శాతం మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. అంటే దాదాపు 82 శాతం జీవోలు ఇంకా రహస్య ఫోల్డర్లలోనే మగ్గుతున్నాయి. గత ప్రభుత్వంలో 5060 శాతం దాచిపెట్టేవారని అనుకుంటే, ప్రస్తుత గణాంకాలు అంతకంటే ఎక్కువగా ఉండటం విస్మయానికి గురిచేస్తోంది. బదిలీలు, ఆర్థిక వ్యయం వంటి అంశాలను ప్రజల కంట పడకుండా ఉంచేందుకు రహస్య జీవోల అస్త్రాన్ని ప్రభుత్వాలు వాడుకుంటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.సమాచార హక్కు చట్టం సెక్షన్ 4 ప్రకారం, ప్రభుత్వాలు తమ నిర్ణయాలను స్వచ్ఛందంగా బహిర్గతం చేయాలి. కానీ తెలంగాణలో మాత్రం జీవో కాపీ కావాలంటే కోర్టులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక ప్రజా ధనం, ప్రజా ప్రయోజనం ముడిపడి ఉంటాయి.

## బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ సీఐ ను సస్పెండ్ చేయాలి



**మొదటి పేజీ తరువాయి**

అన్నారు. మీరు అలాంటిది మానుకోండి అని ప్రజల ప్రాణాలు మాకు అవసరం లేదు అని ఇష్టానుసారంగా మాట్లాడడం చాలా దుర్మార్గమని బెల్ట్ షాపులను అరికట్టే బాధ్యత ఎక్సైజ్ అధికారులకు ఉందని కానీ బాధ్యతను మర్చి వ్యవహరిస్తున్నారని ప్రజల సొమ్మును జీతం రూపంలో తింటూ ప్రజలకు రక్షణ కల్పించలేని జోగిపేట ఎక్సైజ్ సీఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని లేని యెడల ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## నకిలీ ఎస్‌ఓటి పోలీసుల హల్ చల్

**మొదటి పేజీ తరువాయి**

ఇంతలోనే బాధితుడునీ తీసుకొని వెళుతుండగా గేటు వద్ద పోలీసులు ఇద్దరు వ్యక్తులనుఅదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్ట్ చేసిన వారిలో నర్సింహా రాజు, రవీంద్ర బాబు ను అదుపులోకి తీసుకున్నారు.

## టార్గెట్ కేసీఆర్, కేటీఆర్..

❖ *ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.*

❖ *ఫోన్ల ట్యాపింగ్, హార్డ్ డిస్క్‌ల ధ్వంసం వంటి అంశాలపై ప్రశ్నల వర్షం.*





**దశ, హైదరాబాద్:** తెలంగాణ రాజకీయ యవనికపై పెను ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు సిట్ అధికారుల విచారణ ముగిసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రెండు వారాల పాటు ఆయన్ను తమ కస్టడీలో ఉంచుకుని విచారించిన సిట్, గడువు ముగియడంతో ఇవాళ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుంచి ఆయన్ను విడుదల చేసింది. అయితే, ప్రభాకర్ రావు విడుదలతో ఈ కేసు ముగిసిపోలేదని, అసలు కథ ఇప్పుడే మొదలైందన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా సాగుతోంది. ప్రభాకర్ రావు నుంచి రాబట్టిన సమాచారం ఆధారంగా దర్యాప్తు సంస్థ తదుపరి అడుగులు వేయబోతోంది.

గులాబీ బాస్ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ట్రబుల్ షూటర్ హరీశ్ రావుల మెడకు ఈ కేసు ఉచ్చు బిగుస్తోందనే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ నెల 12న సిట్ ఎదుట లొంగిపోయిన ప్రభాకర్ రావును అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ప్రధానంగా ఆయన ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న సమయంలో జరిగిన అక్రమ నిఘా, ఫోన్ల ట్యాపింగ్, హార్డ్ డిస్క్‌ల ధ్వంసం వంటి అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. విచారణలో ఆయన తొలుత అధికారులకు సహకరించలేదని, సమాధానాలు దాటవేసే ప్రయత్నం చేశారని సమాచారం. దీంతో సిట్ అధికారులు తమ వ్యూహాన్ని మార్చి, ఇప్పటికే కస్టడీలో ఉన్న మరో నిందితుడు, మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుతో కలిపి ప్రభాకర్ రావును విచారించారు.

ప్రణీత్ రావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినప్పుడు, కొన్ని కీలక విషయాలపై ఆయన మౌనం వహించారని, మరికొన్నింటికి పొంతన లేని సమాధానాలు చెప్పారని తెలుస్తోంది.సిట్ ప్రధానంగా ఫోకస్ చేసిన అంశం.. ప్రభాకర్ రావు రీ అపాయింట్మెంట్. ఆయన పదవీ విరమణ చేసిన తర్వాత కూడా, నిబంధనలకు విరుద్ధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయన్ను ఎస్ఐబీ చీఫ్‌గా ఎందుకు నియమించింది? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. కేవలం రాజకీయ ప్రత్యర్థులపై నిఘా పెట్టడానికే ఈ నియామకం జరిగిందా అనే కోణంలో సిట్ ఆరా తీసింది. దీనికి తోడు, అప్పటి మంత్రి హరీశ్ రావుతో ప్రభాకర్ రావు తరచూ ఎందుకు భేటీ అయ్యారన్న ప్రశ్నపై ఆసక్తికర చర్చ నడిచింది. "మావోయిస్టుల ముప్పు, నక్సల్స్ కార్యకలాపాల గురించి వివరించడానికే హరీశ్ రావును కలిసేవాడిని" అని ప్రభాకర్ రావు సమర్థించుకున్నట్లు తెలిసింది.


Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.